551) కేదారగౌళ

ప॥ అందుమీద మేలుదాన వాతనికి నీవు దొల్లె। కందువె చూతువుగాక గరిసించ నేటికే ॥

చ॥ చిక్కని వెన్నెలతేట చెలియ నీమొగమోట। అక్కజపు పతి నింకే మనగలవే।
నిక్కియాతడన్నీ జేసె నీపై వలపు వేసె। మక్కువవాడ సుద్దులు మమ్మేమడిగేవే॥

చ॥ పచ్చితేనె పలుకులు పడతి నీ పలుకులు। యిచ్చట నాతని నింకా నేమనేవే।
రచ్చలకు నాడె యెక్కె రాతిరి నీకు మొక్కె। ముచ్చట కిందేమి మామోములు చూచేవే॥

చ॥ చెప్పరాని విందులు సేసెటి నీ పొందులు। యిప్పుడు శ్రీవేంకటేశు నేమి సేసేవే।
తప్పకితడె కలసె తమకములు వలసె। వొప్పుగా మమ్ము మెచ్చితి వొరయ నేమిటికే॥